నేడు విద్యా సంస్థలకు సెలవు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 9వ తేదీ సోమవారం కాకినాడ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలకు సెలవును ప్రకటిస్తున్నట్లుకలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం దృష్ట్యా కాకినాడ జిల్లా పరిధిలోని అన్ని పాఠశాలలకు ప్రభుత్వ శెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. ఏ ఒక్క ప్రయివేట్ పాఠశాల కూడా నిర్వహించకూడదని విధిగా సెలవును అమలు చేయాలని ఆయన తెలిపారు. అలాగే జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా సెలవు ప్రకటించినట్లు వెల్లడించారు.

ఏలేరుకు పోటెత్తిన వరద

- దిగువకు 8 వేల క్యూసెక్కుల నీరు విడుదల
- అప్రమత్తమైన జిల్లా అధికార యంత్రాంగం
- పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - ఏలేశ్వరం, కాకినాడ, పెద్దాపురం, సామర్లకోట

ఏజెన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఏలేరు రిజర్వాయర్‌లోకి పెద్దఎత్తున వరద నీరు చేరుతుంది. రిజర్వాయర్ సామర్థ్యం 86.56 మీటర్లకు కాగా ఆదివారం రాత్రి 10 గంటల సమయానికి రిజర్వాయర్‌లో 85.30 మీటర్ల నీటి మట్టానికి చేరుకుంది. ఏలేరు ఆయకట్టు పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంట పొలాలు, గ్రామాల్లోని పల్లపు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ పరిస్థితుల్లో ఏలేరు రిజర్వాయర్ నుంచి సముద్రానికి నీటి విడుదల చేపట్టిన కాలువ గట్టులు పటిష్టంగా లేకపోవడంతో గండ్లు పడి వరద ముంపు ప్రమాదం పొంచి ఉంది. ఆదివారం రాత్రి 10 గంటల సమయానికి రిజర్వాయర్‌లోకి 17,517 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉందని ఎఇ పట్టాభిరామయ్య చౌదరి వెల్లడించారు. ప్రస్తుతానికి వివిధ కాలువల ద్వారా 7,775 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ భద్రత దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు మరింత పెరిగితే అధికారులు నీటిని విడుదలను మరింత పెంచే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏలేరు ఆయకట్టు గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ఏలేరు ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. ఆదివారం మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వరద నీరు చేరుతుందన్నారు. దీంతో ఏలేరు దిగువకు ఐదువేల నుంచి 10 వేల క్యూసెక్కుల వరకూ నీటిని విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఏలేరు, సుద్దగడ్డ వాగు ప్రభావిత మండలాల్లో తహశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పిఠాపురం, యు.కొత్తపల్లి మండలాల్లో తహశీల్దార్లు, విఆర్‌ఒలు తమ హెడ్ క్వార్టర్లలోనే ఉండి ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కూలిపోయేందుకు అవకాశం ఉన్న గృహాల నుంచి ప్రజలను తక్షణం ఖాళీ చేయించాలన్నారు. పునరావాసానికి కేంద్రాన్ని తక్షణం అందుబాటులోకి తేవాలన్నారు. అవసరమైన చోట బోట్లు వినియోగించుకునేందుకు బోట్లు ముందస్తుగా ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. చెరువులు, కాలువలు పొంగి పొర్లే అవకాశాలున్న చోట మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అటువంటి వాటిని ముందుగా గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. గట్లు తెగిపోయేందుకు అవకాశం ఉన్న చెరువులు, గండ్లకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ముంపు ప్రాంత పరిధిలో గర్భిణిలు, బాలింతలు, వృద్ధులు చిన్న పిల్లలను ముందుగానే ఆసుపత్రులకు తరలించాలన్నారు. ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన ఆదేశించారు. ముంపు ప్రాంతాలలో వైద్య సిబ్బంది 24 గంటలు పని చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా వర్షాల కారణంగా ఇళ్లలోకి నీరు వచ్చే ప్రాంతాలను గుర్తించడంతోపాటు విద్యుత్ సరఫరా విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇవే కాకుండా గ్రామాలు, పట్టణాలలోని మంచి నీటి ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఏలేరు కాలువను పరిశీలిస్తున్న సామర్లకోట టిడిపి నాయకులు

వంతెనపై రాకపోకలు బంద్

ఏలేరు నదిపై ఉన్న ఏలేశ్వరం-అప్పనపాలెం వంతెనపై రాకపోకలను నిలుపుదల చేశారు. మూడేళ్ల క్రితం భారీ వరదలకు ఈ వంతెన కుంగిపోయింది. నాటి నుంచి కేవలం ద్విచక్రవాహనాలపై మాత్రమే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో రావాలంటే అప్పనపాలెంతోపాటు, మరో 4 గ్రామాలకు చెందిన ప్రజలు జగ్గంపేట మండలం మామిడాడ, ఇరుపాక, కిర్లంపూడి మండలం సోమవారం గ్రామాల మీదుగా ఎర్రవరం తిరిగి రావలసి వచ్చేది. అయితే ప్రస్తుతానికి ఏలేరు నుంచి దిగువకు నీటిని విడుదల చేయడంతో ద్విచక్రవాహనాల రాకపోకలను నిషేధించారు. దీంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

పెద్దాపురంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ఏలేరు నుంచి ఏలేరు ప్రాజెక్టు నుంచి 7,775 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో పెద్దాపురం డివిజనల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఏలేరు ప్రభావిత ప్రాంతాల్లో ఆర్‌డిఒ జె.సీతారామారావు, సిఐ క్రాంతికుమార్, ఎస్ఐ మౌనిక, ఇరిగేషన్ అధికారులు పర్యటించారు. కాండ్రకోట నుంచి కట్టమూరు, తిమ్మాపురం, కాట్రావులపల్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

ప్రభావిత ప్రాంతాల్లో టిడిపి నేతల పర్యటన

ఏలేరు ప్రభావిత ప్రాంతాల్లో టిడిపి నేతలు పర్యటించారు. సామర్లకోట పట్టణ టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బదుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, బలుసు వాసు, తదితరులు ఏలేరు బ్రిడ్జిని, పిఠాపురం రోడ్డులోని టిడ్కో గృహాలను పరిశీలించారు.

గరికిపాటి రాజారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

ప్రజా కళలకు దిక్సూచి గరికపాటి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా కళారూపాలకు పుట్టినిల్లుగా ప్రజానాట్య మండలిని తీర్చిదిద్ది ప్రజా కళలకు దిక్సూచిగా గరికపాటి రాజారావు నిలిచిపోయారని పలువురు కొనియాడారు. ఆదివారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి రొంగల వీర్రాజు అధ్యక్షతన జరిగిన ప్రజా కళాకారుడు గరికపాటి రాజారావు వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం మాట్లాడుతూ ప్రజా శ్రమైక జీవనంలో మమేకమై వెల్లివిరిసిన ఆట, పాట, రాగం, నృత్యం రాచరిక వ్యవస్థలో ప్రభువుల భావాలకు, ఆధ్యాత్మిక, పురాణ భావజాలాల ప్రచారానికి ఆలంబనగా మారిపోయాయన్నారు. సమాజంలో మనుషుల మధ్య, వృత్తుల మధ్య వివక్షత విజృంభించినప్పుడు ఆధ్యాత్మిక వాగ్గేయకారులైన అన్నమయ్య, వీరబ్రహ్మేంద్రస్వామి వంటి వారు తమ పాటలు, తత్వాల్లో సమానత్వాన్ని ప్రబోధించారన్నారు. అనంతర కాలంలో ప్రభలిన వర్గ పోరాటాలలో ప్రజా పోరాటాలకు అండగా అవే కళారూపాలు ఆలంబనయ్యాయన్నారు. ఈ ప్రజా కళారూపాలను రూపొందించడంలో, ప్రజా కళాకారులను తీర్చిదిద్దటంలో గరికపాటి రాజారావు పాత్ర కళారంగ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సామాన్యమైన జానపద కళారూపాలను అసామాన్యంగా తీర్చిదిద్దిన ఘనత గరికపాటికే దక్కుతుందన్నారు. ఈ సభలో దారపురెడ్డి సత్యనారాయణ, డి.కృష్ణ, మహపాతిన రాంబాబు, గూనూరు వెంకటరమణ, కుంచె అచ్చారావు పాల్గొన్నారు.

వర్షంతో మునిగిన రహదారులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావం పలు గ్రామాల్లో రహదారులు జలమయం అయ్యాయి. కోరంగి, తాళ్ళ రేవు పంచాయతీల సరిహద్దు గొల్లలవీధి పూర్తిగా నీట మునిగింది. దీంతో ఆ రహదారిలో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తాళ్లరేవు సత్యసాయి హైస్కూల్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశం వర్షపు నీటితో నిండిపోయింది. దీంతో ముంపు నీరు గొల్లల వీధికి చేరుకోవడంతో రహదారి మునిగిపోతుంది.

నీటిలో రెండు పంచాయతీల సరిహద్దు రోడ్డు దుస్థితి

చిత్తడిగా జగనన్న కాలనీ రోడ్డు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వేకువజాము నుంచి వర్షం ఎడా తెరిపి లేకుండా కురుస్తుంది. ఈ వర్షానికి ప్రజానీకం కేవలం తమ ఇళ్లకే పరిమితమయ్యారు. ఆయా గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. గత రెండు రోజులుగా వర్షం తగ్గుముఖం పట్టడంతో పొలాల్లో నీటిని బయటకు పోయేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి వర్షం ముంచెత్తడంతో రైతులు దిగాలుపడ్డారు. డ్రెయినేజీల్లో పూడికను తీయకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి రావడంతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. వాహన దారులు, ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. స్థానిక జగనన్న కాలనీలో రోడ్లు లేకపోవడంతో కురుస్తున్న వర్షాలకు చిత్తచిత్తడిగా మారాయి. రామవరం గ్రామంలో గోనాడ వెళ్లే మార్గం వద్ద రహదారి గుంతలు ఏర్పడి మోకాలి లోతు నీరు చేరింది.

బురదమయంగా జగనన్న లే అవుట్ రోడ్డు

జిల్లాలో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

ప్రజాశక్తి - కాకినాడ

అల్పపీడన ప్రభావంతో రానున్న 5 రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ షాన్‌మోహన్ ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. వర్షాల పట్ల జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్లో 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎద్దైనా సమస్య తలెత్తితే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425-3077 సమాచారం అందించాలన్నారు. 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే మండల స్థాయిలోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిఠాపురం 9849903918, గొల్లప్రోలు 9849903880, యు.కొత్తపల్లి 9154247464, జగ్గంపేట 9849903883, కిర్లంపూడి 9849903886, గండేపల్లి 98499 03884, ప్రత్తిపాడు 9849903885, ఏలేశ్వరం 9849903921, శంఖవరం 984990 3906, రౌతులపూడి 9154247588, కరప 984990 3908, కాకినాడ రూరల్ 9849903875, 78 9391122, కాకినాడ పట్టణం 984990 3874, పెద్దాపురం 9849903881, సామర్లకోట 9849903876, తుని 9849903887, తొండంగి 9849903907, కోటనందూరు 8008803205, తాళ్లరేవు 9849903878, కాజులూరు 9849903877, పెదపూడి 8008803207 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల కోసంపైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు జిల్లాలో డిప్యూటీ సిఎం పర్యటన

ప్రజాశక్తి - కాకినాడ

డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సోమవారం కాకినాడ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8:30 కు మాదాపూర్‌లోని ఆయన నివాసం నుంచి బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని 9 గంటలకు బేగంపేట ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి మధురపూడి విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో 9:45కి చేరుకుంటారు. 9:50కి ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి కాకినాడ కలెక్టరేట్‌కు రానున్నారు. 11:20కి కలెక్టరేట్లో అధికారులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు.

బాధితులకు సరుకుల అందజేత

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక మణికర్ణిక యువజన సంఘం ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు దాతల నుంచి నిత్యవసర సరుకులు, బట్టలు, చిన్నపిల్లలకు తిండి బండారాలు సేకరించారు. సేకరించిన వస్తువులను విజయవాడకు తరలించి బాధితులకు అందచేసినట్లు సంఘం అధ్యక్షురాలు గున్నాబత్తుల అనూష తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు మొగలంక శ్రీనివాస్, రామిశెట్టి దేవి, కొండ్రోతు మణికంఠ స్వామి, గున్నాబత్తుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు దుస్తులు అందిస్తున్న బృందం

పెన్షన్ ప్యారడైజ్ బోర్డులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగరాన్ని ఒకప్పుడు పెన్షన్ ప్యారడైజ్ అనేవారని, గత వైసిపి పలనలో అది కాస్తా భూకబ్జాల నగరంగా మారిపోయిందని, దాన్ని పోగొట్టేందుకు నగరానికి ఇరువైపుల పెన్షనర్ ప్యారడైజ్ అనే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఎంఎల్‌ఎ పంతం నానాజీ సూచించారు. ఆది వారం కాకినాడ రైల్వే స్టేషన్ ప్రాంగణంలోని రైల్వే పింఛనుదారుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో కాకినాడ నగరాన్ని అక్రమాలకు అడ్డాగా మార్చే శారని అన్నారు. నగర పరిధిలో ఎక్కడో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి స్థలం కొనుగోలు చేసుకుని ఇల్లు నిర్మించుకునేందుకు ఎంతోమంది ఉత్సాహాన్ని చూపే వారని, ఆ పద్ధతిని కొనసాగిం చేందుకు తమ ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు విఎస్ఎస్.మూర్తి, కార్యదర్శి బివి. రమణ, ట్రెజరర్ టి.రఘురాం, కోఆర్డినేటర్ కెవి. రామారావు, జాయింట్ సెక్రటరీ జిలాని బాషా, చీఫ్ అడ్వైజర్ ఎన్‌వి.రమణారావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ పంతం నానాజీ

బాధితులకు ఎపిడబ్ల్యూజెఎఫ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి - జగ్గంపేట

అనారోగ్యంతో మృతి చెందినా, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన పలువురు జర్నలిస్టుల కుటుంబాలకు ఎపిడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధులు ఆర్థిక సాయాన్ని అందించారు. ఇటీవల కాలంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ మెంబర్ పోతిరెడ్డి వీరబాబు అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టులు కొత్తపల్లి రాంబాబు, చింతపల్లి శివ గాయాల పాలయ్యారు. ఈ సమాచారాన్ని అందుకున్న ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, రాష్ట్ర నాయకురాలు మున్ని, జిల్లా ట్రెజరర్ పి.రామకృష్ణ స్థానిక నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు అడబాల వీరభద్రరావు, కార్యదర్శి తణుకు రామచంద్రరావు లు మృతి చెందిన వీరబాబు కుటుంబానికి రూ.10 వేలు, గాయపడిన ఇద్దరికి రూ.5 వేలు చొప్పున చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యూజెఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ విలేకరులకు అండగా ఉండేది, ఆదుకునేది ఒక్క ఎపిడబ్ల్యూజెఎఫ్ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొత్త సతీష్, వట్టూరి వీరబాబు, కృష్ణ, వడ్డి సుధాకర్, అడబాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కును అందిస్తున్న యూనియన్ నాయకులు

కంప్యూటర్‌పై అవగాహనా తరగతులు

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని మాధవపట్నం శివారు జమున నగర్ కాలనీలో అంగర లక్ష్మీ కాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ బాల మందిరంలో ఆదివారం సాయంత్రం కంప్యూటర్‌పై అవగాహన తరగతులు నిర్వహించారు. బాల మంది రం నిర్వాహకులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హేమంత్ .కంప్యూటర్‌పై అవగాహన తరగతులు నిర్వహించారు. కథలు చదవడం, చదివిన కథలు చెప్పడం, కథ ద్వారా భాషాభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. కథలోని పదాలు ఉక్తలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన కె.మాధురికి బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న శిక్షకుడు

నూతన కమిటీ ఎంపిక

ప్రజాశక్తి - కరప

కరప మండల అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎంపికయిందని నూతన అధ్యక్షులు జల్లా శివకుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని 22 గ్రామాలకు చెందిన సభ్యులతో ఈ కమిటీ ఏకగ్రీవంగా ఎంపికయిందని వివరించారు. సంఘానికి గౌరవ అధ్యక్షులుగా ఊభా ఏడుకొండలు, అధ్యక్షులుగా జల్లా శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా పోలినాటి శ్రీనివాస్‌రావు, ట్రెజరర్‌గా మొసలి శ్యామ్, ఉపాధ్యక్షులుగా మోకన అశోక్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా పోలినాటి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా మెండు గోవిందు, పోలినాటి లక్ష్మణ్‌రావు, వార జార్జ్‌రాజ్, యండమూరు సర్పంచ్ మారెళ్ల శ్రీనివాసరావు, ఇతర కార్యవర్గ సభ్యులు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులు చిన్న వెంకటేశ్వరరావు, సభ్యులు సాదే వీరరాఘవ, సవిలే రాజేష్, మారెళ్ళ వెంకటరమణ,పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

భయం గుప్పెట్లో తాండవ తీరప్రాంత ప్రజలు

ప్రజాశక్తి - కోటనందూరు, రౌతులపూడి

గత వారం రోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల తాండవ పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలతో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వర్షపు నీరు తాండవ రిజర్వాయర్లకు భారీగా వచ్చే చేరడంతో ప్రస్తుతం 378 అడుగులు నీటిమట్టం చేరుకుంది. తాండవ రిజర్వాయర్ సామర్థ్యానికి చేరుకోవడం అదనపు జలాలను తాండవా యేరులోకి విడుదల చేస్తున్నట్లు డిఇ పి.అనురాధ తెలిపారు. దీంతో అల్లిపూడి, కోటనందూరు, కాకరాపల్లి, తుని ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తాండవ నుంచి దిగువకు నీటి విడుదలతో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌ఎ యనమల దివ్య అధికారులను ఆదేశించారు. అలాగే ఏలేరు ప్రాజెక్టు నుంచి ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేయడంతో రౌతులపూడి మండల అధికారులు అప్రమత్తం అయ్యారు. ఏలేరు నిటి ప్రవాహం వల్ల ముంపునకు గురయ్యే గ్రామాల్లో ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ పివి.సత్యనారాయణ ఆదివారం గంగవరం, బలరామపురం, శృంగవరం, బంగారిపేట గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా మందస్తు జాగ్రత్త తీసుకోవాలని, ఏమైనా ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉంటే తక్షణమే తనకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. బలరామపురం గ్రామంలో ఎంపిడిఒ ప్రేమ్ సాగర్ పర్యటించారు.

వరద బాధితులకు సర్పంచ్ ఆర్థిక సాయం

మంత్రి సుభాష్‌కు చెక్కును అందిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి - కాజులూరు

విజయవాడ వరద బాధితులకు బందనపూడి సర్పంచ్ డేగల తిరుమలవేణి ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్‌కు అందచేశారు. రామచంద్రపురం టిడిపి కార్యాలయంలో మంత్రిని కలిసి ఈ మేరకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి లక్ష రూపాయలు ఆర్థిక సాయాన్ని సర్పంచ్ తిరుమలవేణి అందించడం అభినందనీయమని అన్నారు. ఇదేవిధంగా ప్రతీ ఒక్కరూ ముందుకువచ్చి తమ వంతు ఆర్థిక సాయాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సలాది గౌతమ్, బంటు వీరబాబు, కొమ్మారెడ్డి దొరబాబు, డేగల శ్రీను, డేగల చంద్రరావు, డేగల మురళి, డేగల అభి పాల్గొన్నారు.

రియల్టర్ నుంచి సామాజిక స్థలాలు రాబట్టాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

చీడిగలో నాన్ లే అవుట్స్‌ను సంపూర్ణంగా అరికట్టి రియల్టర్ల నుంచి సామాజిక స్థలాలు రాబట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఆదివారం స్థానిక రెవెన్యూ కాలనీలో చుక్కన సత్యనారాయణరాజు ప్రాంగణంలో సిపిఎం చీడిగ గ్రామ మహాసభ జరిగింది. సీనియర్ నాయకులు అంకం సుబ్రహ్మణ్యం అరుణ పతకాన్ని ఆవిష్కరించారు. జుత్తుగ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన మహాసభకు జిల్లా కన్వీనర్ ఎం. రాజశేఖర్, రూరల్ మండల కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. పెద్దింశెట్టి రామకష్ణారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. నూతన కార్యదర్శిగా, జిల్లా మహాసభ ప్రతినిధిగా పి.రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లోవరాజు, అనంత తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎల్ఐసి వారోత్సవాలు

ప్రజాశక్తి - కోటనందూరు

తుని ఎల్ఐసి బ్రాంచ్‌లో జీవిత బీమా వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజా ఉన్నత పాఠశాల హెచ్ఎం పి.శేషగిరి పాల్గొని మాట్లాడారు. వారోత్సవాలను పరష్కరించుకుని వ్యాసరచన, డ్రాయింగ్, పాటల పోటీలు నిర్వహించారు. విజేతలుకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గరిటి శోభన్‌కుమార్, కెఎన్‌వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సంఘటనా ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నాయకులు

అగ్నిప్రమాదంలో పెంకుటిల్లు దగ్ధం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని జార్జీపేటలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇంధన సాయి, సూర్యనారాయణలకు చెందిన పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైంది. అందులో గృహోపకరణాలు, బంగారం వస్తువులు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. సుమారు రెండు లక్షల వరకూ నష్టం వాటిల్లిందని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో బయటపడ్డారు. యానాం అగ్ని మాపక వాహనం స్థానికుల సహకారంతో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదం విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణమని స్థానికులు భావిస్తున్నారు. సర్పంచ్ గుత్తుల సత్యవేణి, సూర్యనారాయణ, ఇతర నాయకులు, అధికారులు పరిశీలించారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను ఓదార్చారు. ప్రభుత్వం నుంచి సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

పెనుగుదురులో దారుణ హత్య

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెనుగుదురు గ్రామానికి చెందిన తుమ్మలపల్లి లక్ష్మణరావు(58) దారుణ హత్యకు గురయ్యాడు. స్థానిక ఇన్‌ఛార్జ్ ఎస్ఐ ఆర్‌విఎన్.మూర్తి తెలిపిన వివరాలు ఇలావున్నాయి..పెనుగుదురు గ్రామానికి చెందిన తుమ్మలపల్లి లక్ష్మణరావు, వందే రాంబాబు అనే పాత నేరస్తుడు మరికొంతమంది కలిసి ఆదివారం మద్యం సేవిస్తున్నారు. ఈ క్రమంలోనే మాట మాట పెరిగి ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో పాతనేరస్తుడైన వందే రాంబాబు తన దగ్గర ఉన్న చాకుతో లక్ష్మణరావు పొట్టలో పొడిచాడు. అదే చాకుతో అతని గొంతుకను కోసి హత్య చేశాడు. వెంటనే కుటుంబీకులు లక్ష్మణరావును కాకినాడ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. హత్య చేసిన రాంబాబును పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఎఎస్ఐకి గాయాలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

రోడ్డు ప్రమాదంలో తొండంగి పోలీస్‌స్టేషన్ ఎఎస్ఐ ఎస్.ప్రసాదరావు తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తొండంగి పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహించుకుని శనివారం కాకినాడ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఎఎస్ఐ ప్రసాద్‌రావును ఉప్పాడ నుంచి వస్తున్న ఆటో స్థానిక ఫిషింగ్ హార్బర్ సమీపంలో ఢీకొట్టింది. దీంతో స్థానికులు 108కు ఫోన్ చేసినా ఫలితం లేకపోవడంతో మత్స్యకారలు మత్స్యకారులు ఆటోలో కాకినాడ ప్రయివేట్ హాస్పటల్‌కు తరలించారు

ఆసుపత్రిపై దాడి కేసులో ఆరుగురి అరెస్టు

ప్రజాశక్తి - రావులపాలెం

రావులపాలెంలో ప్రగతి నర్సింగ్ హోమ్‌పై దాడి కేసులో పోలీసులు ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. రోడ్డు ప్రమాదంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఆసుపత్రిపై కొందరు వ్యక్తులు దాడి చేసి ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచి, అడ్డుకున్న డాక్టర్ కర్రి సందీప్ రెడ్డితోపాటు సిబ్బందిపై దాడి చేసి, ఆసుపత్రి ఫర్నీ చర్‌ను ధ్వంసం చేసిన ఘటన పాఠకులకు విధితమే. ఈ మేరకు నమోదు అయిన కేసులో దాడికి పాల్పడిన ఆరుగురిని పోలీసులు శనివారం అరెస్టు చేసినట్లు సిఐ జేమ్స్‌రత్నప్రసాద్ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో జరిగిన సంఘటనపై ఆసుపత్రికి వచ్చిన వారు బుడ్డిగ వెంకటేశ్వర్లుపై దాడి చేసి చితకబాదారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన డాక్టర్ కర్రి సందీప్ రెడ్డి, సెక్యూరిటీ, సిబ్బందిపై దాడి చేసి విచక్షణారహితంగా కొట్టారు. ఆసుపత్రి వైద్యులు, బాధితుడు వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సిసి కెమెరా పుటేజీల ఆధారంగా దాడికి పాల్పడిన పి.గన్నవరం మండలం గంటిపెదపూడి గ్రామానికి చెందిన చిటికెన బాలబాలాజీ, కుప్పాల సూర్యనారాయణ, కుప్పాల జయబాబు, దంగేటి వెంకట రామ దుర్గారావు, యర్రంశెట్టి సాయి హేమంత్ రాజ్ కుమార్, కొత్తపేట మండలం గంటి గ్రామానికి చెందిన దిరిసిల చరణ్ తేజలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు సిఐ జేమ్స్ తెలిపారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక బస్టాండ్ ఇన్ గేట్ లో బస్సు ఢీకొని కంబాల లక్ష్మి(58) మృతి చెందినట్లు ఎస్ఐ జి.చంటి తెలిపారు. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం తిరుపతిపురం గ్రామానికి చెందిన కంబాల లక్ష్మీ తన కుమార్తె స్వగ్రామం ఆత్రేయపురం మండలం వాడపల్లి వెళ్లి తిరిగి తన స్వగ్రామం వెళ్లడానికి రావులపాలెం బస్టాండ్ ఇన్ గేట్ నుంచి వెళుతుండగా కాకినాడ వైపు నుంచి వస్తున్న లగ్జరీ బస్సు ఆమెను ఢీకొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగుల మందు తాగిన మహిళ మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

భర్త వేధింపులు భరించలేక పురుగుల మందు తాగిన మహిళ చికిత్స పొందుతూ మతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..మండలంలోని వద్దిపర్రు గ్రామానికి చెందిన మానేపల్లి గోవిందుకి ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన వెంకటలక్ష్మితో 20 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ఇద్దరు కుమార్తెలు. భర్త గోవిందు ప్రతిరోజు మద్యం తాగి వచ్చి భార్యను వెంకటలక్ష్మిని వేధించేవాడు. భర్త పెట్టే వేధింపులు భరించలేక ఆమె ఈనెల 7న ఇంటి వద్ద పురుగుల మందు తాగింది. ఆమెను చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అప్పట నుంచి చికిత్స పొందుతోంది. పరిస్థితి విసమించడంతో ఆదివారం మృతి చెందింది. ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

జిల్లా పారిశ్రామికాభివృద్ధికి కృషి

ముఖాముఖి

-జిల్లా పరిశ్రమల శాఖ జిఎం వి.ఆదిశేషు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జిఎం వి.ఆదిశేషు అన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు, మౌలిక వసతులు మెరుగు పరచడానికి, నిబంధనలను క్రమబద్ధీకరించడం, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఎపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విధానం 2024-29, ఎంఎస్ఎంఇ, ఎంటర్ ప్రెన్యూర్షిప్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలన ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న వనరులను పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో జిల్లాకు ఎలాంటి పరిశ్రమలు వస్తే ఉపయుక్తంగా ఉంటుందో పారిశ్రామికవేత్తలు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. జిల్లాలో పారిశ్రామిక రంగానికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు గురించి ఆయన ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు.

జిల్లాలో ఎన్ని పరిశ్రమలున్నాయి.?

జిల్లాలో సుమారు 13,681 వరకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలున్నాయి. ఇవి నూనె శుద్ధి, టైల్స్ తయారీ, రైస్ మిల్లింగ్ , ఆహార శుద్ధి, ప్యాకేజింగ్, వ్యవసాయ ఆధారిత, మత్స్య ఆధారిత ఉత్పత్తులు ఆటోమొబైల్, ఇంజనీరింగ్, ఫ్యాబ్రికేషన్ మొదలైన రంగాల్లో స్థాపించిబడ్డాయి.

2023-24 ఏడాదికి ఏయే లక్ష్యాలను నిర్దేశించారు.?

2023-24 ఆర్థిక సంవత్సరంలో సుమారు 6 వేల పరిశ్రమలు స్థాపించడానికి లక్ష్యంగా తీసుకున్నాము. వీటి ద్వారా దాదాపు 30 వేల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పని చేశాం. 2024 మార్చి 31 నాటికి 3,912 పరిశ్రమలను స్థాపించి రూ.159.34 కోట్లు పెట్టుబడులు సేకరించామన్నారు. వీటి ద్వారా 13,745 మందికి ఉపాధి కల్పించాం. అలాగే గత ఏడాది జూలై నెలాఖరు వరకూ రెండో విడతలో 1949 పరిశ్రమలను స్థాపించి రూ.79.73 కోట్లు పెట్టుబడులు పెట్టించడం ద్వారా మరో 7,679 మందికి ఉపాధి కల్పించాం. అలాగే జిల్లా వ్యాప్తంగా 62 భారీ, మధ్యతరహా పరిశ్రమల స్థాపించడం ద్వారా రూ.26,454.36 కోట్లు పెట్టుబడితో 32,227 మందికి ఉపాధి కల్పించాం.

ఏయే పరిశ్రమలను స్థాపించారు.?

ఎరువుల తయారీ కర్మాగారాలు, నూనె శుద్ధి రెఫైనరీ పరిశ్రమలు, ఆయిల్, గ్యాస్ ఉత్పత్తి, రైస్ మిల్లులు, పేపర్ తయారీ పరిశ్రమలు, ఆహార, వ్యవసాయ ఉత్పత్తులు, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు తదితర పరిశ్రమలను స్థాపించడానికి చర్యలు తీసుకున్నాం.

పారిశ్రామిక రాయితీలు ఏ విధంగా ఇచ్చారు.?

2021-22 సంవత్సరం ఆగస్టులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి రూ. 32.10 కోట్లు వివిధ పరిశ్రమలకు రాయితీల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ రాయితీలను నేరుగా పారిశ్రామికవేత్తల ఖాతాలలో సిఎఫ్ఎంఎస్ విధానం ద్వారా జమ చేయడం జరిగింది. ఇందులో వైఎస్ జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా 18.58 కోట్లు ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామిక వేత్తలకు విడుదల చేయడం జరిగింది. అలాగే 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో వివిధ పారిశ్రామిక రాయితీల క్రింద రూ.14.22 కోట్లు 205 మంది పారిశ్రామికవేత్తలకు మంజూరు చేశాం. దీనిలో రూ. 9.36 కోట్లు 83 మంది ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామిక వేత్తలకు అందజేయడం జరిగింది.

ఎన్ని పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశారు.?

2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 204 పరిశ్రమలకు పారిశ్రామిక అనుమతులు కోసం దరఖాస్తులు అందాయి. వీటిలో 164 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయగా మూడు దరఖాస్తులను తిరస్కరించాం. మిగిలిన 37 దరఖాస్తులు వివిధ శాఖల అనుమతుల కోసం పంపడం జరిగింది.

పిఎం ఉపాధి కల్పనా పథకం ఎలా అమలవుతుంది.?

పిఎంఇజిపి పథకంలో భాగంగా జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 128 యూనిట్లను స్థాపించగా రూ.685.2 లక్షల మార్జిన్ మనీ మంజూరు చేయడం జరిగింది. వీటి ద్వారా 856 మందికి ఉపాధి పొందుతున్నారు. 2024-25 సంవత్సరంలో 73 యూనిట్లు మంజూరు చేయగా రూ.343.31 లక్షల మార్జిన్ మనీ అందజేయడం జరిగింది. వీటి ద్వారా 162 మంది ఉపాధిని పొందుతున్నారు.

ఫిజియోథెరపీకి పెరుగుతున్న ఆదరణ

హలో... డాక్టర్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయడంతోపాటు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్‌లు లేని వైద్యం రావడంతో ఫిజియోథెరపీకి ఆదరణ పెరుగుతుంది. మానసికంగా, శారీరకంగా కుంగిపోయే రోగుల పాలిట ఫిజియోథెరపీ వైద్యం సంజీవనిగా నిలుస్తుంది. మారుతున్న శాస్త్ర పరిజ్ఞానంతో సైన్స్ నిత్యం అనేక కొత్త పోకడలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపే క్రమంలోనే ఫిజియోథెరపీ వైద్యశాస్త్రంలో ఉపవిభాగంగా ఆవిర్భవించింది. 1951 సెప్టెంబర్ 8లో ఫిజియోథెరపీ కౌన్సిల్ ఏర్పాటైంది. ఈ రోజునే ప్రతి ఏడాదీ ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసేందుకు దోహదం

ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా సూదులు, మందులు గుచ్చకుండా దీర్ఘకాలిక వ్యాధులు నయం చేయడమే ఫిజియోథెరపీ వైద్యం. ఏజెన్సీ గిరిజనలతోపాటు, మెట్ట ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఏలేశ్వరంలో 2011 సంవత్సరంలో ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభిం చాము. తక్కువ ఫీజులతో అధునాతన పరికరాలతో పక్షవాతం, స్పాండిలైటిస్, నరములు సచ్చి పడిపోవుట, పుట్టుకతో పిల్లల్లో వచ్చే అనేక వ్యాధులకు తమ వద్ద శాశ్వత ఉపశమనం పొందే అవకాశం ఉంది. గత 15 ఏళ్లుగాసేవా దృక్పథంతో నడుపుతున్న మా క్లినిక్‌కు మంచి స్పందన వస్తుంది.

-డాక్టర్ పిడిఎంఎల్.నాయుడు, డాక్టర్ నాయుడు ఫిజియోథెరపీ క్లినిక్

సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం

అలోపతిలో వాడే మందులతో వచ్చే సైడ్ ఎఫెక్ట్‌లను గుర్తించిన ఎంతోమంది దేశ విదేశాల్లోని వైద్య నిపుణులు ఫిజియోథెరపీని ప్రోత్సహిస్తున్నారు. ఈ వైద్యం ద్వారా దీర్ఘకాలిక సమస్యలైన స్పాండిలైటిస్, ప్రోజన్ షోల్డర్, టెన్నిస్ ఎల్బో వంటి దీర్ఘకాలిక శాశ్వత ఉపశమనం లభిస్తుంది. ఈ మధ్యకాలంలో యువత, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడటం వల్ల భుజాలు, నడుం, మెడనొప్పులతో బాధపడే వారికి ఫిజియోథెరపీ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఉపశమనం పొందొచ్చని వైద్యులు చెబుతున్నారు. పక్షవాతంబారిన పడిన వారికి ఫిజియోథెరపీలో చికిత్సను అందిసుత్నున్నారు.కాళ్లు, చేతులు చచ్చుపడడం, మూతి వంకర పోవడం, కళ్లు తెరవ లేకపోవడం వంటి లోపాలన్నీ ఈ ఫిజియోథెరపీ వైద్యం ద్వారా నయం చేస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధపడే ఎందరో చిన్నారులకు ఈ చికిత్స విధానం వారి భవితకు బాటలు వేస్తుంది. బైపాస్ సర్జరీలు, ఆర్థోపెడిక్ సర్జరీలు ఇతర శాస్త్ర చికిత్సల అనంతరం కూడా వైద్యులు ఫిజియోథెరపీని సిఫార్సు చేస్తున్నారు.

కండరాల పునరుద్ధరణకు

ఎవరైనా గాయం, వైకల్యంతో బాధపడుతున్నప్పుడు శారీరక భాగాల పనితీరును సాధారణ స్థితికి తెచ్చేందుకు ఫిజియోథెరపీ వైద్యం ఉపకరిస్తుందని వైద్యులు తెలుపుతున్నారు. ఫిజియోథెరపీ వైద్యం 1996వ సంవత్సరం నుంచి భారత దేశంలో అత్యంత ప్రజాదరణ పొందుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రతి ఏడాది సెప్టెంబర్ 8వ తేదీని అధికారికంగా ఫిజియోథెరపీ డేని నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రహదారుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

మంత్రి దుర్గేష్, ఎంపీ పురంధేశ్వరం

మోరంపూడి ఫ్లయ్ ఓవర్‌ను ప్రారంభించిన నేతలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రహదారుల విస్తరణ మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. ఆదివారం రాజమండ్రి మోరంపూడి వద్ద జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన ఫ్లయ్ ఓవర్‌ను రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్‌లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడారు. రహదారిపై ఉన్న ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించి, ప్రమాదాలు నివారించే విధంగా నేడు ఫ్లయ్ ఓవర్‌ను ప్రారంభించుకోవడం హర్షణీయమన్నారు. ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో మరిన్ని ఫ్లయ్ ఓవర్లను నిర్మిస్తామన్నారు. ఎంపీ పురంధేశ్వరి మాట్లాడుతూ ఫ్లయ్ ఓవర్‌పై రాకపోకలు ప్రారంభించిన అనంతరం సర్వీసు రోడ్డును కూడా అభివృద్ధి చేస్తామన్నారు. దివాన్ చెరువు, బొమ్మూరు, ఐటిసి, వేమగిరి ఫ్లై ఓవర్లను కూడా వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ గతంలో రాజమండ్రి ఎంపీ గా మురళీమోహన్ ఉన్న సమయంలో వేమగిరి నుంచి దివాన్ చెరువు వరకు ఐదు ఫ్లై ఓవర్లు మంజూరయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టులు నిర్మాణ ప్రక్రియ లేకుండా నిర్వీర్యం చేశారన్నారు. త్వరలోనే వాటి సాకారం దిశగా ప్రభుత్వ పనిచేస్తుందన్నారు. సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాయన్నారు. గత పాలకుల అవగాహన రాహిత్యంతో నాలుగు ఫ్లై ఓవర్లను కోల్పోయామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, హైవే అధికారులు పాల్గొన్నారు.

ఫ్లయ్ ఓవర్ ప్రారంభంలో ఎంపీ, ఎంఎల్ఎలు

ప్రక్కిలంక ఆటోనగర్ వద్ద బురదమయంగా రహదారి

ఎడతెరిపివ్వని వర్షం

ప్రజాశక్తి - తాళ్లపూడి

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మండలంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి ఆగకుండా వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా తాళ్లపూడి మెయిన్ బజార్‌తో పాటు గ్రామాల్లోని పల్లపు ప్రాంతాలు నీట మునిగాయి. ప్రక్కిలంక మెయిన్ రోడ్‌లో ఆటోనగర్ ప్రాంతంలో వర్షపు నీరు బయటకు పోయే మార్గం లేక నిలిచిపోయింది. వాహనదారులతోపాటు పాదదారులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మరో రెండు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు చేస్తున్న హెచ్చరికలతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న, నిత్యావసరాలు అందజేసిన సమాఖ్య సభ్యులు

కిడ్నీ వ్యాధి బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లపూడి

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమై పైడిమెట్ట గ్రామానికి చెందిన కొప్పాక నానికి జగ్జీవన్‌రామ్ సమాఖ్య ఆర్థిక రూ.5వేల ఆర్థిక సాయం అందించింది. మరో రూ.5వేల విలువ చేసే నిత్యావసర సరకులను అందించింది. ఈ కార్యక్రమంలో సమాఖ్య గౌరవాధ్యక్షులు కొప్పాక పోసియ్య, అధ్యక్షులు దేవరపల్లి రమేష్, సభ్యులు ఎ.రాజు, సుబ్బారావు, కె.అఖిల్, డి.భువన్, కె.శేఖర్, ఎస్.అలీ పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.2.15 లక్షల విరాళం

సీతానగరం: విజయవాడ వరద బాధితులకు రఘుదేవపురం గ్రామ కూటమి నాయకులు, గ్రామస్తులు రూ.2.15 లక్షలను విరాళంగా ఇచ్చారు. ఈ చెక్కును ఎంఎలఎ బత్తుల బలరామకృష్ణకు అందజేశారు. సేకరించిన చెక్కులన్నీ సంబంధిత గ్రామ నాయకుల సమక్షంలో సిఎం అందిస్తామని ఎంఎల్ఎ తెలిపారు. కార్య క్రమం లో కూటమి నాయకులు కాండ్రు శ్రీనివాస్, బొల్లి వేణుగోపాలకృష్ణ, బొమ్మిరెడ్డి సూరి బాబు, దాసరి రమేష్, చుండ్రు సత్య ప్రసాద్, మామిడాల సుబ్రహ్మణ్యం, పాలచర్ల పూసల, దొడ్డె శ్రీనివాస్, గట్టి సత్యనారాయణమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నల్లజర్ల: విజయవాడ వరద బాధితుల సహాయార్థం నల్లజర్ల గ్రామానికి చెందిన గుంటముక్కల సుబ్బారావు రూ.25వేల విరాళాన్ని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజుకు అందించారు. ఆదివారం నల్లజర్లలో జరిగిన ఓ ప్రయివేట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎకు ఆయన ఈ మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొఠారు గాంధీ, తెలుగు మహిళ నాయకులుకొఠారు అనంతలక్ష్మి, ముళ్లపూడి బాపిరాజు, ఏలేటి సత్యనారాయణ, వి.సత్యనారాయణ, ఎ.రామకృష్ణ, నాదెండ్ల శ్రీరామ్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఆర్థిక సాయం అందిస్తున్న మానవతా

వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ఒంటరిగా జీవిస్తున్న బల్లిపాడుకు చెందిన కొప్పాక సరోజినికి వైద్య ఖర్చుల కోసం మండల మానవతా శాఖ రూ.6వేల సాయాన్ని అందించింది. కార్యక్రమంలో మానవతా శాఖ అధ్యక్షుడు అంకెం సురేష్ సభ్యులు సనపల రాజశేఖర్, సాయన సుబ్బారావు, కె.వెంకటేశ్వర రావు, వి.వీర్రాజు, టి.రామ్మోహనరావు, ఎ.వెంకటేష్, కె.లాజర్, జి.అనిల్ పాల్గొన్నారు.

10 నుంచి కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

చిన్నకోరుమిల్లి గ్రామంలో సీతారామ కాపు కళ్యాణ మండపం నందు ఈనెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు వారం రోజులపాటు కంటి శుక్లాల ఉచిత శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బులుసు కనకదుర్గ, వెంకట సత్య సుబ్రహ్మణ్యశర్మ జ్ఞాపకార్థం లంకా విజయ, మెహర్ చంద్, బులుసు, భమిడిపాటి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తారన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం నిర్వహిస్తారన్నారు.

బైపాస్‌లో భారీ గణపతి మండపం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పలు ప్రాంతాల్లో గణేశ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పలుచోట్ల భారీ మండపాలు ఏర్పాటు చేశారు. సుంకర పాలెం బైపాస్ జంక్షన్లో స్థానిక వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ మండపం విశేషంగా ఆకట్టుకుంటోంది. జార్జీపేట, నీలపల్లి, పటవల, పోలేకుర్రు తాళ్ళరేవు, శ్రీరామ్‌నగర్, గాంధీనగర్, జీ.వేమవరం, చినవలసల, కోరంగి, బొడ్డు వెంకటాయపాలెం, గాడిమొగ గ్రామంలో ను ఘనంగా స్థానిక యువకులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మహారాజశ్రీ రాజమహేంద్రవరం
గౌరవనీయులైన 1వ అదనపు జిల్లా కోర్టులో
I.A.No.326/2024
O.S.No.55/2017
పార్టీలు:
టి. సరస్వతి ...పిటీషనరు/వాది
మరియు
డి.డి.మిల్లు, రాజవోలు, రిప్./మేనేజింగ్ పార్టనరు, సి.హెచ్.గాయత్రి,(భర్త) సీతయ్య చౌదరి, రాజవోలు, రాజమహేంద్రవరం రూరల్ మండలం వగైరా ...రెస్పాండెంట్లు
4. కొమ్మన సత్య శ్రీదేవి, (భర్త) జనార్ధనరావు, డోరు నెం.2-12-9, వెంకటనగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
పై నెంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంటును పార్టీగా చేర్చమని దాఖలు చేసిన పిటీషన్‌లో మీరు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు అందుకోనందున కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ బహిరంగా ప్రకటన ద్వారా తెలియచేయడమైనది. పై నెంబరు పిటీషను మీ హాజరుకు గాను పై కోర్టులో ది. 17-09-2024 వ సం॥రం తేదీకు వాయిదా అయివున్నది. కావున మీరు పై కోర్టు ఎదుల ది. 17-09-2024 వ సం॥రం తేదీ ఉదయం 10-30 ని॥లకు స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై పిటీషను మీ పరోక్షమున నిర్ధారింపబడును.
యమ్.ఆర్ సత్యసాయి(రాంబాబు)
అడ్వకేటు, రాజమహేంద్రవరం

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
M.V.O.P.646 / 2023
Between:
1. Eeta Ramana
2. Eeta Param jyothi
3. Eeta Ramesh ...Petitioners
And
Gangula Sai Ram and Others ...Respondents
R1. Gangula Sai Ram,S/o.Naga Babu, Hindu, Male, Aged 35 years, Driver cum Owner of Tata Intra V30 Auto bearing Regd.No.AP-39-UF-9389, R/o. D.No.1-164, Sugar Cane Road, Vella Village, Ramachandrapuram Mandal, Dr.B.R.Ambedkar Konaseema District. RCPM DMC ...1st Respondent
పై నంబరు పిటిషన్ లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 24-09-2024 సం॥రం తేది ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లెనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.మహేష్‌కుమార్
రాజమండ్రి అడ్వకేటు, రాజమండ్రి
04-09-2024 8885551188

మహారాజశ్రీ గౌరనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, రాజమహేంద్రవరం వారి కోర్టులో
E.A.No.120/2024
A.A.C.F. NO.199/2019
(సెక్షన్ 50 సి.పి.సి)
పార్టీలు:
మెసర్స్ జగ్గనని చిట్‌ఫండ్స్ ప్రయివేటు లిమిటెడ్ రిప్.బై.డైరక్టరు ఎ.శ్రీనివాసరావు ...పిటీషనరు
పి.మాధవి(డైడ్) మరియు వగైరా ...రెస్పాండెంట్లు
4. పెనుబోయిన తేజస్విని, (తండ్రి) పెనుబోయిన నాగేశ్వరరావు,హిందువు, వయస్సు 36 సం॥లు, డోరు నెం.81-33-4/1, శ్రీ సాయి తేజ రెసిడెన్సి, వాకర్స్ రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరిజిల్లా
5. పెనుబోయిన సాయి కృష్ణ (తండ్రి) పెనుబోయిన నాగేశ్వరరావు, హిందువు, వయస్సు 34 సం॥లు, డోరు నెం. 81-33-4/1, శ్రీ సాయి తేజ రెసిడెన్సి, వాకర్స్ రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.
6. వెంట్రపాటి సత్యవతి, (భర్త)(లేటు) వెంట్రపాటి రామకృష్ణ రావు, హిందువు, వయస్సు 68 సం॥లు, డోరు నెం. 81-33-4/4, శ్రీ సాయి తేజ రెసిడెన్సి, వాకర్స్ రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.
7. వెంట్రపాటి ప్రతాప్ కుమార్ (తండ్రి)(లేటు) వెంట్రపాటి రామకృష్ణ రావు,హిందువు, వయస్సు 43 సం॥లు డోరు నెం. 81-33-4/4, శ్రీ సాయి తేజ రెసిరెడెన్సి, వాకర్స్ రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.
8. వెంట్రపాటి ప్రతాప్ కుమార్ (తండ్రి)(లేటు) వెంట్రపాటి రామకృష్ణ రావు, హిందువు, వయస్సు 50 సం॥లు, డోరు నెం. 81-33-4/3, శ్రీ సాయి తేజ రెసిరెడెన్సి, వాకర్స్ రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.
మరియు
9. వెంట్రపాటి సతీష్ కుమార్, (తండ్రి)(లేటు)వెంట్రపాటి రామకృష్ణ రావు, హిందువు, వయస్సు 47 సం॥లు, డోరు నెం. 81-33-4/5, శ్రీ సాయి తేజ రెసిరెడెన్సి, వాకర్స్ రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.
పై పిటీషనరు మిమ్ములను పై ఈ.పి.లో వెంట్రపాటి రామకృష్ణ రావు గారి వారసులుగా పార్టీలుగా చేర్చమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరు నిమిత్తము పై కోర్టులో ది. 23-09-2024 వ సం.రం. తేదీనకు వాయిదా అయి ఉన్నది. కావునా మీరు పై కోర్టు ఎదుట ది. 23-09-2024వ సం.రం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై పిటీషను మీ పరోక్షమున నిర్ధారింపబడును.
యమ్.ఆర్.సత్యసాయి(రాంబాబు)
అడ్వకేట్, రాజమహేంద్రవరం

సిఐగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణభగవాన్

ప్రజాశక్తి - సామర్లకోట

సిఐ కృష్ణభగవాన్

సామర్లకోట సిఐగా ఎ.కృష్ణభగవాన్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. కాకినాడలో విఆర్ నుంచి సిఐగా బదిలీపై వచ్చారు. స్టేషన్ సిబ్బంది సిఐకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన సిబ్బందిని పరిచయం చేసుకున్నారు.

లింకు దస్తావేజులు పడిపోయాయి
తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ మండలం హుకుంపేట పంచాయతీ రామకృష్ణ నగర్ కాపురస్తులు సయ్యద్ జాఫర్ కుమారుడు సయ్యద్ మహ్మద్ హుస్సేన్ కి, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సిటీ ఇన్నిసుపేట కాపురస్తురాలు దీప్తి మహంతి హనుమాన్ ప్రసాద్ భార్య దీప్తి మహంతి వెంకట తులసి నుండి 06/10/1998 న కడియం ఎస్.ఆర్.ఓ ద్వారా సంక్రమించిన సర్వే నంబర్: 88 లో ప్లాట్ నెంబర్: 49 లో 111 చదరపు గజాల ఖాళీ స్థలాని సంబంధించిన డాక్యుమెంట్లు నెంబర్: 1627/1998 గల దస్తావేజులు పని నిమిత్తం 16 జూలై 2024న సీతానగరం బస్సులో వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయాయి.దొరికినవారు ఈ క్రింది అడ్రస్ అందజేయగలరు
సయ్యద్ కరిముల్లా బాషా
s/o సయ్యద్ మహ్మద్ హుస్సేన్,
3 - 793, రామకృష్ణ నగర్, హుకుంపేట,
రాజమండ్రి రూరల్,తూర్పుగోదావరి జిల్లా,
పిన్ కోడ్: 533107.ఎ.పి. 9966535389

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE RAMACHANDRAPURAM
I.A.NO.62 / 2020 IN O.S.No.417/2018
Between:
Ramesh Kumar Jain ...Petitioner/Plaintiff
and
Palleti Veera Raghavulu(Died)@Others ...Respondents/proposed Parties/Defendants
5th Respondent/Proposed Party.
Palleti Rambabu,S/o.Late Veera raghavulu, Age 30 Years, Hindu,R/o. Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr.B.R.Ambedkar Kona Seema District(Erstwhile East Godavari District)
6th Respondent/Proposed Party.
Lanka Baby, W/o.Rambabu D/o Late Veera raghavulu, Age 40 years, Hindu, R/o Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr.B.R.Ambedkar Kona Seema District(Erstwhile East Godavari District)
7th Respondent/Proposed Party.
Kommu Satyavathi, W/o Yakob,D/o Late Veera raghavulu, Age 38 Years, Hindu R/o Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr.B.R.Ambedkar Kona Seema District(Erstwhile East Godavari District)
పై నెంబర్ గ్రంధంలో పై Palleti Veera Raghavulu చనిపోగా అతని యొక్క ముఖ్య వారసులుగా చేరిపించామని పై వాది / పీటీషనురు UNDER ORDER 22 RULES 4 OF CIVIL PROCEDURE CODR
పై నెంబర్ గ్రంధంలో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై I.A.62 / 2020 ను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యమములు నోటీసులు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలాయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు అమలు జరుపుటకు ది.వి. 10-09-2024 తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుల ది.వి.10-09-2024 తేదిన ఉదయం 10-30 ని॥లకు హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేని యడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చెయ్యగలరు.
కె.గోవింద రాజులు
రామచంద్రాపురం అడ్వకేట్
తేది.06-09-2024 కుందురు, కె.గంగవరం మండలం

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE RAMACHANDRAPURAM
I.A.NO.61 / 2020 IN O.S.No.417/2018
Between:
Ramesh Kumar Jain ...Petitioner/Plaintiff
and
Palleti Veera Raghavulu(Died)@Others ...Respondents/proposed Parties/Defendants
5th Respondent/Proposed Party.
Palleti Rambabu,S/o.Late Veera raghavulu, Age 30 Years, Hindu,R/o. Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr.B.R.Ambedkar Kona Seema District(Erstwhile East Godavari District)
6th Respondent/Proposed Party.
Lanka Baby, W/o.Rambabu D/o Late Veera raghavulu, Age 40 years, Hindu, R/o Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr.B.R.Ambedkar Kona Seema District(Erstwhile East Godavari District)
7th Respondent/Proposed Party.
Kommu Satyavathi, W/o Yakob,D/o Late Veera raghavulu, Age 38 Years, Hindu R/o Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr.B.R.Ambedkar Kona Seema District(Erstwhile East Godavari District)
పై నెంబర్ గ్రంధంలో పై Palleti Veera Raghavulu చనిపోగా అతని యొక్క ముఖ్య వారసులుగా చేరిపించామని పై వాది / పీటీషనురు UNDER SECTION 5 OF LIMITATION ACT
పై నెంబర్ గ్రంధంలో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై I.A.61 / 2020 ను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యమములు నోటీసులు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలాయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు అమలు జరుపుటకు ది.వి. 10-09-2024 తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుల ది.వి.10-09-2024 తేదిన ఉదయం 10-30 ని॥లకు హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేని యడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చెయ్యగలరు.
కె.గోవింద రాజులు
రామచంద్రాపురం అడ్వకేట్
తేది.06-09-2024 కుందురు, కె.గంగవరం మండలం

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE RAMACHANDRAPURAM
I.A.NO.63 / 2020 IN O.S.No.417/2018
Between:
Ramesh Kumar Jain ...Petitioner/Plaintiff
and
Palleti Veera Raghavulu(Died)@Others ...Respondents/proposed Parties/Defendants
5th Respondent/Proposed Party.
Palleti Rambabu,S/o.Late Veera raghavulu, Age 30 Years, Hindu,R/o. Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr.B.R.Ambedkar Kona Seema District(Erstwhile East Godavari District)
6th Respondent/Proposed Party.
Lanka Baby, W/o.Rambabu D/o Late Veera raghavulu, Age 40 years, Hindu, R/o Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr.B.R.Ambedkar Kona Seema District(Erstwhile East Godavari District)
7th Respondent/Proposed Party.
Kommu Satyavathi, W/o Yakob,D/o Late Veera raghavulu, Age 38 Years, Hindu R/o Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr.B.R.Ambedkar Kona Seema District(Erstwhile East Godavari District)
పై నెంబర్ గ్రంధంలో పై Palleti Veera Raghavulu చనిపోగా అతని యొక్క ముఖ్య వారసులుగా చేరిపించామని పై వాది / పీటీషనురు UNDER ORDER 22 RULES 9 OF CIVIL PROCEDURE CODE
పై నెంబర్ గ్రంధంలో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై I.A.63 / 2020 ను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యమములు నోటీసులు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలాయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు అమలు జరుపుటకు ది.వి. 10-09-2024 తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుల ది.వి.10-09-2024 తేదిన ఉదయం 10-30 ని॥లకు హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేని యడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చెయ్యగలరు.
కె.గోవింద రాజులు
రామచంద్రాపురం అడ్వకేట్
తేది.06-09-2024 కుందురు, కె.గంగవరం మండలం